ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం | 13 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5

రామాయి బ్యాంకు దోపిడీకి యత్నించిన

# దొంగల ముఠా అరెస్ట్

ముగ్గురు దొంగల అరెస్ట్, మరో ముగ్గురి పరార్
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




3

ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా

# హనుమాన్ జయంతి



ఊరూరా మారు మ్రోగిన జైశ్రీరామ్ నినాదాలు
హనుమాన్ చాలీసా పారాయణం
భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
అడుగడుగునా అన్నదాన కా ర్యక్రమాలు
ఊరూరా శోభాయాత్రలు
ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఎమ్మెల్యేలు
గట్టి పోలీసు బందోబస్తు
శోభయాత్ర ర్యాలీలకు డ్రోన్, సిసి కెమెరాల ద్వారా పర్యవే క్షించిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో శనివారం హనుమాన్ జన్మోత్సవాలు అ త్యంత వైభవంగా, ఘనంగా జ రుపుకున్నారు. ఊరూరా జై శ్రీ రామ్ నినాదాలు మారు మ్రోగా యి. ఎటు చూసినా కాషాయ జెండాలు జై శ్రీరామ్ నినాదాలు వినిపించాయి.తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తు లు పెద్ద ఎత్తున పరుగులు తీసి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయాలని కిటకిటలా డాయి. ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్ద ఎత్తు న అన్నదాన కార్యక్రమాలు ని ర్వహించారు. ఊరూరా భక్తు లు పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అన్నదాన ప్రసా దాలను స్వీకరించారు. ఈ సం దర్భంగా ఆలయ కమిటీల ని ర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. భక్తులతో ఆల యాలన్ని ..మిగతా 2లో



జి.ఓ.నం.129లో అంశాల పునఃపరిశీలనపై

## ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం

కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ జి.ఓ.నం.129లో పొందుపరిచిన అంశాల పునఃపరిశీలనపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు జి.ఓ.నం.129 ..మిగతా 2లో


ఉట్నూర్‌లో హనుమాన్ జయంతి ర్యాలీని

## ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 12,( ప్రజా జ్యోతి)** ఉట్నూర్ మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సంద ర్భంగా హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీనీ ఖానాపూర్ నియోజ కవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ జెండా ఊపి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సం ప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడు కోవాలని అన్నారు. హనుమంతుడి ..మిగతా 2లో

# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా హనుమాన్ జయంతి





మొదటి పేజీ తరువాయి...

నిండిపోయాయి. అనంతరం సాయంత్రం ఊరూరా శోభయాత్రలు పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీరాముని, హ నుమాన్ విగ్రహాలను వాహనా ల్లో పెట్టి ఊరేగించారు. బాజా బజంత్రీలతో, డిజె సౌండ్ సిస్టం లతో ప్రత్యేక పాటలు పాడు తూ నృత్యాలు చేస్తూ శోబ యాత్ర నిర్వహించారు. ఈ శో భాయాత్ర సందర్భంగా ఎటు వంటి ఆవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందో భస్తును ఏర్పా టు చేశారు. అడుగడుగున పోలీసు బలగాలను మోహరించారు. ఈ శోభాయాత్ర పై పోలీసులు ప్రత్యేక నిఘా ఏ ర్పాట్లు చేశారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో భారీ ఎత్తున జరిగిన హనుమాన్ శోభాయా త్ర సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చే సి, బందోబస్తు ప్రక్రియను, శో భాయాత్ర ను డ్రోన్ కెమెరా ద్వా రా, సీసీ కెమెరాల ద్వారా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ పర్యవేక్షించారు. పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర సంద ర్భంగా 300 పోలీసు సిబ్బంది తో భారీగా బందోబస్తు ఏర్పా టు చేయడం జరిగిందని తెలి పారు. హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఆదిలా బాద్ లోని సంజయ్ నగర్, బు క్తాపూర్, రవీంద్ర నగర్ పోలీస్ కాలనీ,కొలిపూర తదితర కాల నీలలో గల శ్రీ పంచముఖి హ నుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి సేవ కార్య క్రమం నిర్వహించారు. హను మాన్ ఉత్సవ విగ్రహాన్ని పల్ల కిలో ఉంచి ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని స్వామివారి పల్లకి మోశారు. జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి పార్టీ నాయ కులు గటిక క్రాంతి కుమార్, ద శరథ్ పటేల్, ముకుంద రావు సాయి, లాలమున్న, జోగురవి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతికి ప్రముఖుల ఆహ్వానం

**వాంకిడి, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో ఈనెల 14న నిర్వహించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు పలువురు జిల్లా ప్రముఖులను ఆహ్వానించి నట్లు మండల అంబేత్కర్ సంఘం నాయకులు తెలిపారు. శనివారం అదిలాబాద్ ఎమ్మెల్సీ దండ విట్టల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విష ప్రసాద్ రావు,జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు ఎస్పి చిత్తా రంజన్ దాస్, మాజీ ఎమ్మెల్యే అతని సక్కు గార్లను ఆహ్వాన పత్రం అందించి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరినట్లు వారు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే జెండా వందన కార్యక్రమం నుండి సామూహిక అన్నదాన కార్యక్రమం వరకు ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్య అతిథులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. వీరితోపాటు స్థానిక సీఐ సత్యనారాయణ ఎస్సై ప్రశాంత్ తో పాటు స్థానిక నాయకులను సాధర%శీ%గా ఆహ్వానించినట్లు వారి పేరు కొన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు.

### గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు

జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామ గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత, సింబల్ ఆఫ్ నాలెడ్జ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ అశోక్ మహల్కార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో శాంతియుతంగా అంబేద్కర్ శోభయాత్రను నిర్వహించాలని, ముఖ్యంగా మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అంబెడ్కర్ సంఘం ఉపాధ్యక్షులు హంసరాజ్ దుర్గం, సమాజ అధ్యక్షులు విలాస్ కోబ్రాగడే, మహాత్మ రాజేంద్రప్రసాద్, కోశాధికారి విజయ, వర్షం కమిటీ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిలోగా విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహం ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా విగ్రహ ఏర్పాటు పనులు వేగవంతం చేసి ఈ నెల 14వ తేదీన ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల సంబంధిత పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్త దాన శిబిరం

**వాంకిడి, ఏప్రిల్ 12(ప్రజా జోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారంవాంకిడి మండల అంబేద్కర్ యువజన సంఘం వాంకిడి సహకారంతో సిద్ధార్థ యువజన సంఘం వాంకిడి ఆధ్వర్యంలో మహా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎస్పి చిత్తరందన్ దాస్ హాజరై ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన యువకులు పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశో క్ మాహుల్కర్, మండల అధ్యక్షులు జయరాం, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్, సమాజ అధ్యక్షులు విలాస్, రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్, కార్యదర్శి ప్రతాప్ ఎస్డి ఇన్చార్జి సందీప్ నాయకులు రోషన్ ,విజయ్ ,మనోజ్ ,చింటూ , అరుణ్ , ఇంద్రజిత్, శివాజీ, పోచాలు,పాల్గొన్నారు.



## ఉట్నూర్‌లో హనుమాన్ జయంతి ర్యాలీని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి...

ఆశీస్సులు ప్రజ లపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రపంచమంతా సుఖ సంతోషా లతో ఉండాలని వేడుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కాజల్,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నేత లు, భక్తులు తదితరులు పాల్గొ న్నారు.




## ఈ నెల 20వ తేదీ నుండి ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ పరీక్షలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆర్.బి. హెచ్.వి. ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల- చెన్నూర్ రోడ్, బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- బజార్ ఏరియా లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2.30 గం.ల నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

## జి.ఓ.నం.129లో అంశాల పునఃపరిశీలనపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం

మొదటి పేజీ తరువాయి...

అమలుపై దరఖాస్తు అందజేశారు. పూర్వ వి.ఆర్.ఓ.లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పని చేసిన వి.ఆర్.ఓ.లను జి.ఓ.నం.121 ద్వారా ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేయగా తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ప్రభుత్వం జి.ఓ. నం. 129 ద్వారా ఆప్షన్ పద్ధతిలో తీసుకునే సందర్భంలో గత అనుభవం, సీనియారిటీ, పదోన్నతుల విషయంలో స్పష్టత లేనందున తమకు తగు న్యాయం చేయాలని కోరారు. రెవెన్యూ శాఖలో అందించిన సేవలు, అనుభవం, 2012, 2014, 2019 సం.లో ఎ.పి...టి.ఎస్. పి.ఎస్.సి. ద్వారా నియమించబడిన వి.ఆర్.ఓ.లకు తిరిగి పరీక్షలు నిర్వహించడం, 10వ తరగతి అర్హతతో ఉన్న పూర్వ వి.ఆర్.ఓ.ల విషయంలో ఎలాంటి వివరణ లేకపోవడం, పదోన్నతుల విషయంలో స్పష్టత లేకపోవడం అంశాలపై పునఃపరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులోని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.



## జై హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగింది

**బేజ్జూర్ ఎప్రిల్ 12(ప్రజా జ్యోతి):** మండలకేంద్రంలో శనివారం హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు ఎర్రోజు అనంతం చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెండా పూజ నిర్వహించారు.ఎస్సై ప్రవీణ్ కూమార్ జెండాఉపి బైక్ యాత్ర ప్రారంభించారు. ఎల్కపల్లి.సిద్దాపూర్. నాగుల్వాయి.కృష్ణపల్లి. హేటిగూడ.గ్రామలలోని అంజనేయ స్వామి ఆలయలను దర్శనం చేసుకుంటు జై శ్రీరాం జై హనుమాన్ నామస్మరణతో బైక్ ర్యాలీ తీశారు.దాతాలు షరబత్.మంచినీరు ఏర్పాటుచేశారు.నృత్యాలు చేస్తు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం రంగనాయక స్వామి ఆలయ ఆవరణలో వర్తక సంఘం ఆద్వర్యంలో అన్నప్రాసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పంచాయతీ మెటీల సంఘం ఎన్నిక

**బెజ్జూర్ ఎప్రిల్ 12(ప్రజాజ్యోతి)** గ్రామ పంచాయతీ ఉపాధి హామీ మెటీల సంఘం ఏకగ్రీవంగా అధ్యక్షులు సుంకరి షేణ్ముఖ చారి.ఉప అధ్యక్షులు .రంగు సురేష్ గౌడ్ కార్యదర్శి అడ్డురి రాజేష్ ను మేటీలు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తేలిపారు. ఈ కార్యక్రమంలో మెటీలు జంగిటి మల్లేష్,గుమ్ముల శ్రీనివాస్,పురం వైకుంఠం,తొర్రెమ్ జలపతి, గోగునూరి తిరుపతి,అర్జున్,పెద్దల సంతోష్,బోళ్లబోయిన స్వామి, కావుడే వెంకటేష్,తునికి రాజేష్,గౌత్రే శంకర్,సెండే సాయి, క్రాంతి,ననబోయిన భీమన్న,బుస రవి,బొజ్జ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై వన్ టౌన్ పోలీసులు దాడి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ లో ఇరవేణి ప్రసన్న ఇంట్లో జూదగృహం నిర్వహిస్తుందనే సమాచారం మేరకు వన్ టౌన్ సిఐ దేవయ్య, ఎస్ఐ రాకేష్ లు తమ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో బెల్లంపల్లి కి చెందిన బోట్లకుంట ఆర్జయ్య, బెల్లంపల్లి మహేష్, రాళ్ళబండి శ్రీకాంత్, పూసల శ్రీకాంత్, తోట శంకర్, ఫయాజ్ మహమ్మద్ లను అరెస్టు చేసి ఒక లక్ష 11, 140 రూపాయలు, 5మొబైల్ ఫోన్ లు, స్వాధీన పరుచుకున్నారు చూసి పోలీసులను చూసి భూక్యా సాయి పరారయ్యాడని సిఐ పేర్కొన్నారు.

# రామాయి బ్యాంకు దోపిడీకి యత్నంచిన దొంగల ముఠా అరెస్ట్

### ముగ్గురు దొంగల అరెస్ట్, మరో ముగ్గురి పరార్

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** ఇటీవల ఆదిలాబాద్ రూరల్ మండలం లోని రామాయి గ్రా మం లో ఉన్న తెలంగాణ గ్రా మీణ బ్యాంకు దోపిడీకి య త్నించిన దొంగల ముఠా ను ఎట్టకేలకు పోలీసులు పట్టుకు న్నారు. మొత్తం 9 మంది స భ్యులు గల దొంగల ముఠా నుండి ముగ్గురు దొంగలను పో లీసులు పట్టుకున్నారు. మరో ముగ్గురు దొంగలు పరారీలో ఉ న్నారని వారి కోసం గాలిస్తున్నామని, వారిని కూడా త్వర లోనే పట్టు కుంటామని, మరో ముగ్గురు ఆల్ రెడీ వివిధ కేసు ల్లో జైల్లో ఉన్నారని పోలీసులు వెల్లడించారు.ప్రజల మధ్యలో ఉంటూ ఎన్నో నేరాలకు పా ల్ప డుతూబ్యాంకు కు కన్నం వేసే ప్రయత్నం చేసిన పాత నేరస్తు లను, చాకచక్యంగా దొంగలను సిసిఎస్ రూరల్ పోలీస్ సిబ్బం ది పట్టుకున్నారు.శనివారం స్థా నిక పోలీస్ హెడ్ క్వార్టర్ లో ని ర్వహించిన విలేకరుల సమావే శంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ వివరాలు వెల్లడిం చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణంలోని వివి ధ కాలనీలకు సంబంధించి ఒక ముఠాగా ఏర్పడి జల్సాలకు అ లవాటుపడి పలువురు యు వ కులు నేరాలకు పాల్పడుతూ జల్సాలకు తిరుగుతూ గత డి సెంబర్ 12 న ఆదిలాబాద్ గ్రా మీణ మండలం రామాయి గ్రా మంలో గల తెలంగాణ గ్రా మీ ణ బ్యాంకుకు కన్నం వేసి లోప లికి ప్రవేశించి బ్యాంకులో అమ ర్చిన మోషన్ డిటెక్షన్అలారాం సైరన్ రావడంతో దొంగతనం విఫలమై దొంగలు పారిపోయా రు. ఈ కేసులో మొత్తం 9 మం ది దొంగలు నేరానికి పాల్పడ గా, అందులో ముగ్గురు వ్యక్తు లు శనివారం ఆదిలాబాద్ గ్రా మీణ మండలం కచకంటి గ్రా మ శివారులో పోలీసుల కు అ నుమానాస్పదంగా కనిపించగా పోలీసులు పట్టుకోగా నేరం అంగీకరించారు. వారి వద్ద నుం డి బ్యాంకు దొంగతనానికి ఉప యోగించిన గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, గడ్డపార స్వాధీన పరచుకున్నట్లు ఎస్పీ తెలిపా రు. నిందితులలో చవాన్ రవి (కీలక సూత్రధారి, సుపారిమ ర్డర్ కేసులో నిందితుడు), ప్ర స్తుతం వేరేకేసులో అరెస్ట్ అ యి జైల్లో ఉన్నాడు. ఈయన గతంలో మావల పోలీస్ స్టేషన్ లో రఘుపతి తో పాటు ఒక హత్యాయత్నం కేసులో జైలు కి వెళ్ళాడని, జిల్లా పోలీస్ స్టేషన్ లో దొంగతనం కేసులలో జైలు కి వెళ్ళాడని చెప్పారు. మరొక రు సన్నీ ఏ సుక్దేవ్ సన్నీ, ప్రస్తు తం వేరే కేసులో అరెస్ట్ అయి జైల్లో ఉన్నాడని (ఇతను కూ డా ఎన్నో నేరాలలో జైలుకు వె ళ్లి వచ్చినాడు) పుష్ప ఏ పవ న్ (పరారీలొ ఉన్నాడని, మరొ కరు గోవిందుదు కార్తీక్ ఏ గోల్డె న్ కార్తీక్, ప్రస్తుతం 2 టౌన్ లో మర్డర్ కేసులో అరెస్ట్ అయి జై ల్లో ఉన్నాడని(ఇతని పై రౌడీ షీ ట్ ఉంది ), దగడ్ సాయి ఏ సెంబేటి సాయికుమార్ ఏ కుం చాల సాయికుమార్ ప్రస్తుతం అరెస్ట్ అయ్యాడు అని (ఇతను కూడా ఎన్నో కేసులలో అరిస్ట్ ఐ జైలుకు వెళ్లి వచ్చినాడు ), మరో ఇద్దరు మణికంఠ, జాద వ్ రాజు పరారీ లో ఉన్నారని, మరొకరు అశోక్ ఏ ఆశఇతను గతంలో మావల పోలీస్ స్టేషన్ లో ఒక హత్యాయత్నం కేసులో జైలుకి వెళ్ళాడని, వివిధ పోలీ స్ స్టేషన్ లో దొంగతనం కేసుల లో జైలు కి వెళ్ళాడని ప్రస్తుతం అరెస్ట్ చేయడం జరిగిందని అ న్నారు. మరొకరు మినుగు రా జేశ్వర్ ఏ రాజేష్ అరెస్ట్ అయి న వారిలో ఉన్నారని ఎస్పీ వివ రించారు. 9 మంది పై ఆదిలా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 254/ 2024, యు/సెక్ 331(4),305 %=/ష% 62 బిఎన్ఎస్ తో కేసు నమో దు చేసినట్లు తెలిపారు. ఈ నిం దితులందరూ వివిధ జిల్లా ల్లో పలు దొంగతనాలు నిర్వ హిం చినట్టు, కేసులు నమోదు చేసి ఉన్నట్లు తెలిపారు. అనంతరం దర్యాప్తు కొనసాగు తుం దని, మిగిలిన వారిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందం ఏ ర్పాటు చేయడం జరిగిందని తె లిపారు. వివరాలను తెలియ జేస్తూ ఈ చోరీ కి కీలకంగా వ్య వహరించిన చౌహన్ రవి ప్రస్తు తం జైల్లో ఉన్నాడని, ఇతను ఆదిలాబాద్ పట్టణంలో పలు కేసులలో నిందితుడుగా ఉన్న ట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా సన్నీ, గోవిందుడు కార్తీ క్ పలు కేసులను అరెస్ట్ అయి ప్రస్తుతం జైల్లో ఉన్నట్లు తెలిపా రు. దొంగతనం చేసిన పద్ధతిని వివరిస్తూ వీరందరూ దొంగత నానికి దాదాపు ఒక 10 రోజుల ముందు హై వే పై గల ఒక ధా బా లో రామాయి గ్రామంలో గ ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో దొంగతనానికి ప్లాన్ రచిం చారని, ఈ దొంగతనానికి చౌ హాన్ రవి కీలకంగా వ్యవహరి స్తూ ఉన్నాడని తెలిపారు.వీరు గత డిసెంబర్ 12 న రామాయి గ్రామం కు వీరందరూ బైకులపై చేరుకొని అర్ధరాత్రి వరకు వేచి ఉండి ఒకరి తర్వాత ఒకరు ఆ లా అందరు కలిసి గోడకుకన్నం వేసీ ముందుగా సన్నీ బ్యాంకు లోపలికి వెళ్లి బీరు వాలను తె రవడానికి ఆ కన్నం లో నుండి లోపలికి వెళ్ళడానికి ప్రయత్నిం చినప్పుడు బ్యాంకులో ముం దుగానే ఏర్పరిచిన హ్యూమన్ డిటెక్షన్ అలారం మోగినందున వీరందరూ అక్క డి నుండి ప రారయ్యారని తెలిపారు. ఆ రో జు నుండి ఇప్పటి వరకు ప్రత్యే క బృందం దొంగల కై అన్వేషి స్తూ ఉండగా ముగ్గురు నింది తులు పట్టు బడ్డారని వారి వివ రాలను వెల్లడించామని తెలి పారు. ఈ సమావేశంలో ఆది లాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిసిఎస్ సీఐ చంద్ర శేఖర్, రూరల్ సీఐ ఫణి ధర్, ఎస్సై ము జాహిద్, సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఎస్పి అదేశాను సారము డిఎస్పీ ఆ ధ్వర్యంలో చాకచక్యంగా దొం గ లను పట్టుకున్న సిసిఎస్ సీఐ చంద్రశేఖర్, రూరల్ సీఐ ఫణి ధర్, ఎస్సై ము జాహిద్, సిసిఎ స్ సిబ్బంది,ఆదిలాబాద్ రూర ల్ సిబ్బందిని జిల్లా ఎస్ పి అ భినంధించారు.

## దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు ఉచిత కంటి పరీక్షలు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బీకాసిపేట మండలంలోని దేవాపూర్ గవర్నమెంట్ పార్టీ మేనేజర్ ఆనంద్ కులకర్ణిని తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపకులు ఎండి ఉస్మాన్ పాషా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పరిశ్రమ అభివృద్ధి కార్మికుల కష్ట సుఖాల్లో పాల్గొంటున్న ఆనంద్ కులకర్ని ను సోషల్ మీడియా ద్వారా పరిచయమై శనివారం స్వయంగా వెల్లి ఆయనను కలవడం చాలా ఆనందంగా ఉందని ఉస్మాన్ పాషా అన్నారు. త్వరలో కంపెనీలో పనిచేసే కార్మికులకు తాజ్ బాబా సేవ సమితి ఆధ్వర్యంలో దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్ ఆర్ ఆనంద్ కులకర్ణి సహకారంతో మెగా ఉచిత కంటి పరీక్షలు 'నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు త్వరలో తేదీని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.




## ప్రభుత్వ భూమిని కబ్జా చేసి చెట్లను నరికిన ఏడుగురి అరెస్ట్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ భూమిని కబ్జా చేసి చెట్లను నరికిన ఏడుగురి వ్యక్తుల ను కన్నెపల్లి ఎస్సై గంగారం అరెస్టు చేశారు. శుక్రవారం కన్నెపల్లి మండలం కేంద్రంలోని రెబ్బన గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 248 లో గల ప్రభుత్వ భూమిలోకి ఏడుగురు వ్యక్తులు అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ప్రవేశించి ఆ భూమిలో గల చెట్లను నరికి వేసినారని కన్నెపల్లి తహసిల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో నిజమేనని తెలియడంతో ఏడుగురు వ్యక్తులను శనివారం అరెస్టు చేయడమైనది.

# సీసీ రోడ్డును ప్రారంభించిన బాసర మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జంగం రమేష్

**బాసర ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)** బాసర మండలకేంద్రం లోని శారద నగర్ లో పి ఎస్ తెలుగు మీడియం పాఠశాల నుండి వాజీద్ ఇంటి వరకు నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన బాసర మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జంగం రమేష్ ఇటీవలే %వీ+చీ=జు+టా% పథకం క్రింద 500000 లక్షల రూపాయల నిధులను విడుదల చేయించిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశాల మేరకు శారద నగర్ లోని సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. గ్రామస్తులు సిఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మరియు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణ్ రావు పటేల్ ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో షేక్ఇక్రమ్ మొహమ్మద్ హుజూర్, హైమద్, మాజీ వార్డ్ సభ్యులు మహమ్మద్ ఫరూక్, , సయ్యద్ అమీర్,ఫహేద్ హుజుర్ మొహ్మద్ ఫకీర్ హైమద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.







## అంబేద్కర్ కానరాలేదా..?

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 12 (చెన్నూర్).** ఎమ్మెల్యే ఎదుటే రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ను అవమానించేలా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత నాలుగు రోజుల క్రితం భీమారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ప్రసంగాన్ని వినేందుకు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం పై నిల్చుని ఉన్న ఫోటోలు సామాజిక మాధ్యమంలో చక్కర్లు కొడుతుండడం స్థానికంగా విమర్శలకు దారి తీస్తుంది. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కులను కాపాడేందుకు పోరాడి దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించేలా ఆయన విగ్రహంపై కాంగ్రెస్ నాయకులు నిల్చోవడం దారుణమని, ఓ దళిత ఎమ్మెల్యే ఎదుటే ఆయన కార్యకర్తలు ఇంతటి దుశ్చర్యకు పాల్పడినప్పటికీ ఆయన చూస్తూ ఉండడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు దళిత సంఘ నాయకులు కోరుతున్నారు.




## గంజాయి పట్టివేత

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**గంజాయిని సాగుచేసిన అమ్మిన సేవించిన కఠిన చర్యలు**

**బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు**

**బోథ్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)** బోథ్ మండలంలోని కంటేగాం గ్రామానికి చెందిన ప్రభు పెందూర్ అనే వ్యక్తి ఇంటి వద్ద శనివారం గంజాయిని పట్టుకున్నట్లు బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. వెంకటేశ్వర రావు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.తమకు వచ్చిన సమాచారం మేరకు కంటేగాం గ్రామానికి చెందిన ప్రభు పెందూర్ ఇంట్లో సోదాలు నిర్వహించగా ఒక కిలో 450 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు సిఐ తెలిపారు. దీని విలువ సుమారుగా 36,250 రూపాయలుగా ఉంటుందని పేర్కొన్నారు. దీంతో వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా గంజాయిని సాగుచేసిన, నిల్వ ఉంచిన, విక్రయించినా, గంజాయిని సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యంగా గంజాయిని పట్టుకొనుటలో ప్రతిభ చూపిన ఎస్సై ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్స్ అంబాజి, రంజిత్ కుమార్, నరేష్ లను డి.ఎస్.పిఎల్ .జీవన్ రెడ్డి అభినందించినట్లు సిఐ ఏ వెంకటేశ్వరరావు తెలిపారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

**భక్తిశ్రద్ధలతో శోభ యాత్రలు**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు.మండలంలో ఆయా గ్రామాలలో తెల్లవారుజాము నుంచే హనుమాన్ ఆలయాల్లో పూజలు చేశారు.వీర హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలు ఘనంగా భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించి అనంతరం దేవాలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం. గ్రామ ప్రజలకు మరియు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు మరియు హనుమాన్ మాల వేసుకున్న స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

**బోథ్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహిస్తూ భక్తులు భజన కీర్తనలతో ఆలపిస్తూ సాగారు. అనంతరం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదాశివ్, నారాయణ, సంతోష్, రాజేశ్వర్, గంగారం, శివ, రాజు, రాంబత్తుల రాజేశ్వర్, సామరాజు, ప్రకాష్, జగన్ రెడ్డి, ముస్కు రాజేశ్వర్ రెడ్డి, విష్ణు కన్నయ్య వంశీ వినయ్ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు



# రైల్వే ఫిట్ లైన్ అండర్ బ్రిడ్జి పనులు వేగవంతం





## రైల్వే డిఆర్ ఎం ప్రదీప్ కాంబ్లే

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చే పడుతున్న రైల్వే బ్రిడ్జి, రైల్వే ఫి ట్ లైన్ పనులు వేగవంతం చే సి త్వరితగతన పూర్తి చేస్తామ ని రైల్వే డి ఆర్ ఎం ప్రదీప్ కాం బ్లే తెలిపారు.ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ ను రైల్వే డిఆర్ఎం ప్రదీ ప్ కాంబ్లే శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను,తదితర వాటిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆయనను శా లువతో సత్కరించారు. అనం తరం పెండింగ్ ప్రాజెక్టులపై స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లా డుతూ ఎంపీ, ఎమ్మెల్యే రైల్వే సమస్యలపై చర్చించడం జరి గిందన్నారు. అదనపు రైళ్లు పొ డిగించడం పెండింగ్ లో ఉన్న పిట్ లైన్, రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగ వంతంగా పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే కృషితో రైల్వే శాఖ తరపున అవసరమైన అ న్ని చర్యలు చేపట్టి జిల్లా ప్రజ లకు మెరుగైన సేవలు అందిం చడానికి కృషి చేస్తామన్నారు. రైల్వే పిట్ లైన్ పనులు కొన సాగుతున్నాయని.రెండు మూ డు నెలలు పూర్తి అవుతాయని ఎంపీ నగేష్ తెలిపారు. రైల్వే డబల్ లైన్ సర్వే కోసం రైల్వే బోర్డు ఆర్డర్ ఇచ్చిందన్నారు. ప్ర ధానంగా పెండింగ్ లో ఉన్న ప్రా జెక్టులను పూర్తి చేయాలని డి ఆర్ఎమ్ కోరినట్లు ఎమ్మెల్యే పాయల శంకర్ తెలిపారు. అ దిలాబాద్ జిల్లా నుండి కొత్త రై లులను ప్రారంభించాలని అ న్నారు. రైల్వే కు సంబంధించిన సమస్యలు సాధ్యమైనంత తొం దరగా కొలిక్కి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని సూచించారు. వీరితో పాటు రఘుపతి గణేష్ ము కుందరావు శివ తదితరులు పాల్గొన్నారు.



## తల్లి మందలించడంతో కూతురు ఆత్మహత్య

**కడెం,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** తల్లి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కూతు రు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కడెం మండ లంలో చోటుచేసుకుంది. శని వారం కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, తెలిపిన వివరాలు ప్రకా రం కడెం మండలంలోని మొర్రి గూడెం గ్రామానికి చెందిన రా సూరి అనూష(21)అనే యువ తి ఇంట్లో తన తల్లి మందలిం చ డంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంటి పక్కన ఉన్న రేకుల షెడ్డులో చున్నీతో ఉరి వేసుకు ని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలు తండ్రి ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పేర్కొన్నారు.



## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

### ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**కడెం,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి:** రాష్ట్రంలోని ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నా రు. శనివారం కడెం మండలం లోని మాసాయిపెట్ గ్రామంలో హనుమాన్ ఆలయం చుట్టూ ఆరులక్షల పైచిలుకు నిధులతో నిర్మించనున్న ప్రహరీ గోడ ని ర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఖానా పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల ను అభివృద్ధి పరిచేందుకు ప్ర భుత్వం పాటు పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగే ల భూమన్న, ఆలయ కమిటీ చైర్మన్ దినకర్ రెడ్డి, సతీష్ రె డ్డి, తుమ్మల మల్లేష్, అలెగ్జాం డర్, ముస్కు రాజేందర్ రెడ్డి, ఆకుల లచ్చన్న, దుర్గం రాజేష్, తరి శంకర్, గోస్కులమల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా జొన్నలను కొనుగోలు చేయాలి

### రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న

**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎలాంటి ఆంక్షలను విధించకుండా రైతుల వద్ద నుంచి జొన్నలు కొనుగోలు చే యాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్ర న్న డిమాండ్ చేశారు.ఆదిలా బాద్ జిల్లాలో జొన్న పంట సా గువిస్తీర్ణం ఏడాదికేడాది పెరు గుతూవస్తుంది. గత సంవత్స రం పోల్చుకుంటే జొన్న పంట సాగువిస్తీర్ణం 71 వేల 300 ఎ కరాలలో పంట పండిస్తే ఈ సం వత్సరం ఒక లక్ష పదివేల ఎక రాల వరకు జొన్న పంట సాగు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ ఇచ్చిన రిఫోర్ట్ ఆధారంగానే , మొత్తం మీదుగా ఒక ఎకరాకి జొన్నపంట దిగుబడి 15 క్విం టాల్లు వస్తే మొత్తానికి 16 లక్ష ల 50 వేల క్వింటాల్లా పంట దిగుబడి వస్తుంది. కానీ రైతు లు అతి తక్కువ పెట్టుబడితో అధిక పంట దిగుబడి వస్తుంద ని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒ క ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కొ ను గోలు చేస్తుండడంతో గత నాలుగు సంవత్సరాల నుండి రైతులు యాసంగిలో జొన్న పం ట సాగుకు మొగ్గు చూపుతు న్నారని, రైతులు పండించిన జొన్న పంటని మార్కుఫెడ్ ఆ ధ్వర్యంలోని పిఎసిఎస్ ద్వారా ప్రస్తుతం జొన్న పంట కొనుగో లు చేయడంతో ప్రస్తుతం జొన్న పంట దిగుబడి సరాసరిగా 15 క్వింటాల్లా వరకు దిగుబడి వ స్తుంది. కాని రైతులు పండించి న పంటని ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వెం టనే కొనుగోలు చేపట్టాలని సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో కోరారు.ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో జొన్న పంట దాదాపు గా హార్వెస్టర్ల సహాయంతో జొ న్న పంట తీయడం 70 శాతం వరకు కోతలు కోశారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవ డంతో రైతులు పండించిన పం ట నిల్వకు ఇళ్ల ఎదుట, పంట చెండ్లలో, ఖాళీగా ఉన్న స్థలం లో నిల్వ చేస్తున్నారని, మరి కొందరికీ స్థలం లేకపోవడంతో ఇళ్లను, షెడ్లను అద్దెకు తీసుకొ ని పంట నిల్వ చేస్తుంటే, మరి కొంతమంది రైతులు ఆర్థిక ఇ బ్బందులు ఇతర కారణాలతో ప్రయివేటు వ్యాపారులకు అతి తక్కువ ధరకు అమ్ము కుంటు న్నారని, ఒక క్వింటాల్ కి 500 నుండి 600 రూపాయల వరకు నష్టపోతున్నారని సంగెపు బొర్ర న్న పేర్కొన్నారు. గత కొన్ని రో జుల క్రితం వర్షం పడడంతో జొ న్న పంట కొంతవరకు తడిసి పోయిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరగా జొన్న పంట కొనుగోలు కేంద్రా లను ప్రారంభించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షు లు సంగెపు బొర్రన్న రాష్ట్ర ప్ర భుత్వానికి డిమాండ్ చేశారు. ఇదే విదంగా బోథ్ మండలం లోని ధన్నూర్ (బి) లో స్థానిక శాసనసభ సభ్యులు జాదవ్ అనిల్ చే జొన్నపంట కొనుగో లు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ధన్నూర్ క్లస్టర్ లో జొన్న సాగు విస్తీర్ణం 2,200 ఎ కరాలలో జొన్న పంటని పండి స్తున్నారని, జొన్న పంట దిగుబ డి ఒక ఎకరాకి 15 క్వింటాల్లా దిగుబడి వచ్చిన దాదాపుగా 32,వేల క్వింటాల్లా వరకు వ స్తుందని ఆయన అన్నారు.



## ప్రభుత్వ నిధులతో ఆలయాల నిర్మాణాలు కెసిఅర్‌కె సాధ్యం

### మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** మాజీ సీఎం కేసీఆర్ నాయక త్వంలో మొట్టమొదటి సారి ఆలయాల నిర్మాణాలను ప్రభు త్వ నిధులతో చేపట్టడం కెసిఆ ర్ తో మాత్రమే సాధ్యమైందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణం లోని ప లు అనుమాన్ ఆలయాలను సందర్శించారు. సుభాష్ నగర్, టీచర్స్ కాలనీ, హ్యాండ్ క్యాప్ కాలోని, ఫిల్టర్ బెడ్, తో పాటు ఆయా కాలోనీలలోని అను మాన్ ఆలయాల వద్ద జోగు రామన్న ప్రతేక పూజలు నిర్వ యించారు. నిర్వాహకులు ఆయనకు సాదరంగా స్వాగ తం పలకి ఘనంగా శాలువా తో సత్కరించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనాల ను స్వీకరించారు. ఈమేరకు మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో జీవించాలని కోరారు. ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ అనాదిగా వస్తున్న వేడుకలను ఘనంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాడి పంటలు సమృద్ధిగా పండి రై తుల్లో సంతోషం విరాజిల్లాలని కోరారు.హనుమాన్ భక్తులు అ ధిక సంఖ్యలో యువకులు హ నుమాన్ మాలను ధరించి ఆ ధ్యాత్మికతను పెంపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇ జ్జగిరి నారాయణ, మెట్టు ప్ర హ్లాద్, కొండ గణేష్, బట్టు సతీ ష్, ఉగ్గే విట్టల్, అన్నెలా వసం త్, నవతే శ్రీనివాస్, ప్రశాంత్, వినోద్, తదితరులు పాల్గొన్నా రు.